






శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 పేజీలు : 10

# బ్రిడ్జి నిర్మాణం కిలోమీటర్

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 167 వ జాతీయ రహదారి నిర్మాణం పనులలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని సోమశిల కృష్ణానది వంతెనపై తీగల బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. ఇప్పటికే దాదాపు 1600 కోట్ల రూపాయలతో కొల్లాపూర్ నుంచి వయా నాగర్ కర్నూల్ కల్వకుర్తి మీదుగా హైదరాబాద్ కు రాకపోకలు కొనసాగించేందుకు జాతీయ రహదారి నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేశారు.

# జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు



- బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎం.పి.డి. కె.అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి

ఎమ్మెల్యే సతీమణి  యెన్నం ప్రసన్న లక్ష్మి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి

ఉత్సాహంగా బతుకమ్మ ఆడి పాడిన  మహిళలు, యువతులు

తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి నృత్యాలు చేసిన మహిళలు

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి



ఈనెల 29న, జిల్లాలో పర్యటించే మంత్రుల పర్యటను రూ. 91.71 కోట్లతో గ్రామ అభివృద్ధి పనులు, మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. కొండారెడ్డిపల్లి గ్రామం అభివృద్ధిఅధికారుల సమీక్షలో కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఈ నెల 29న, జిల్లాలో రాష్ట్ర మంత్రుల పర్యటన విజయవంతం కావాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని వంగూర్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 91.71 కోట్లు (రూ. 9,171 లక్షలు) రూపాయల వ్యయంతో 18 రకాల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలను మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో  నిర్వహించనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ,జూపల్లి కృష్ణారావు,వాకాటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి,ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, . నారాయణరెడ్డి, డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలని, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి శాఖ కృషి చేయాలన్నారు.గత కొన్ని నెలలుగా కొన్ని శాఖలు చురుకుగా పనులు పూర్తి చేసినందుకు ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మంత్రుల పర్యటనలో ఎలాంటి ఇబ్బందులులేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రోటోకాల్ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకొని పనుల పురోగతి వివరాలతో అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా బ్యాంక్, పాల శీతలీకరణ కేంద్రం ప్రారంభోత్సవం, చిల్డ్రన్స్ పార్క్,వ్యాయామశాల, ఆర్.ఎం.పీ రోడ్డు వంటి పనుల ప్రారంభోత్సవాలు, అదనంగా చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు పక్కా ఏర్పాట్లు చేయాలన్నారు. పనుల నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని,ప్రజలకుఅందే సౌకర్యాలు అన్ని విధాల  ఉపయోగకరంగా ఉండేలా అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు

# కాత్యాయని దేవి రూపంలో అమ్మవారి దర్శనం

**చిన్నంబావి మండలం, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** దేవీ నవరాత్రుల వేడుకల సందర్భంగా చిన్నంబావి మండలం లక్ష్మీ పల్లి గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించాయి. గురువారం, నవరాత్రుల నాలుగవ రోజున, అమ్మవారిని భక్తులకు నచ్చిన రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీ పల్లి గ్రామ పంచాయితీ వద్ద ఏర్పాటుచేసిన మండపంలో అమ్మవారు కాత్యాయని దేవి మాత రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దుర్గాదేవి ప్రతిమకు శ్రీరామ యూత్ సభ్యులు కుంకుమార్చన, లలిత సహస్రనామార్చన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక మహిళలు, భవాని దీక్ష సభ్యులు భక్తిశ్రద్ధతో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని స్మరించారు. వేదికపై బ్రాహ్మణుల వేదమంత్రాలతో, భక్తుల భజనలు మధ్య పంచామృత అభిషేకం చేసి, అష్టోత్తర శతనామావళితో అమ్మవారిని పూజించారు. పూజా కార్యక్రమాల



అనంతరం, భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేయబడింది. ఈ సందర్భంగా మండపంలో పలువురు మహిళలు ప్రత్యేకంగా అమ్మవారికి అర్చనలు చేసి, వేద పండితుల ఆశీర్వాదం పొందారు. భక్తులు ఈ పూజా వేడుక ద్వారా ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందగా, అమ్మవారిని దర్శించడానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు తరలివచ్చారు.

# అమ్మవారి విగ్రహం ముందు బతుకమ్మ సంబరాలు..





**దేవరకద్ర సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోస్థానిక శివాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం ముందు గురువారం రాత్రి మహిళలు బతుకమ్మ సంబరాలు ఆడారు. ఆరు గంటల నుంచి 9 గంటల వరకు మహిళలు పెద్ద ఎత్తున దుర్గామాత విగ్రహం వద్దకు వచ్చి అమ్మవారికి పూజ చేసిన అనంతరం మహిళలు అందరూ ఏకతాటిపై బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. బతుకమ్మ సంబరాలు చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున దేవాలయం కు చేరుకున్నారు.

## మరో 2 రోజుల వానలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలంగాణలోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం గురువారం అల్పపీడనంగా, శుక్రవారం వాయుగుండంగా బలపడనుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది శనివారం నాటికి తీరం దాటే అవకాశం ఉందని, దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదవుతాయని అంచనా వేశారు. గురువారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నల్లగొండ, సూర్యాపేటలో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో ఉరుములు, మెరుపులతోకూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు కురుస్తాయని, 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రం భీం, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## పేద ప్రజల సొంతింటికల నెరవేరాలి


**-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్: సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** పేద ప్రజల సొంతింటి కల నెరవేరాలని ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.గురువారంనాగర్ కర్నూల్ మండలం పెద్దముద్దునూరు గ్రామంలో నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్లను స్వయంగా పరిశీలించారు.అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడి ఇళ్ల నిర్మాణ నాణ్యత, సౌకర్యాలు, అవసరమైన సదుపాయాలపై సమగ్రంగా విచారణ చేసి,త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా అధికారులను ఆదేశించారు.

## నాసిరకం గ్రానైట్ అమ్మిన...

## పట్టించుకోని అధికారులు



**జడ్చర్ల, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతిబీ జడ్చర్ల పట్టణంలో** హర్ష గ్రానైట్ దుకాణం నిర్వాహకుడు హరేందర్ పై ప్రజల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొన్నేళ్ల క్రితం ఓ యజమాని కింద చిన్న ఉద్యోగిగా పని చేస్తూ అందులో నుంచి బయటికి వచ్చి నకిలీ గ్రానైట్ ను అమ్ముతూ జడ్చర్ల గ్రానైట్ వ్యాపారాన్ని శాసించే స్థాయికి ఎదిగాడని విమర్శలు వినిపిస్తున్నాయి. గత కొన్నేళ్ల నుంచి అసలు నాణ్యత కలిగిన గ్రానైట్ బండలు సరఫరా చేయకుండా, రెండో రకం గ్రానైట్ బండలను తీసుకువచ్చి అమాయక ప్రజలకు అధిక ధరలకు అమ్ముతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజలు తమ ఇళ్ల నిర్మాణ పనుల కోసం నమ్మకంతో ఈ దుకాణానికి వెళ్లినా, నాసిరకం గ్రానైట్ బండలను ఇచ్చి మోసం చేస్తున్నాడని వినియోగదారులు చెబుతున్నారు. నిజమైన నాణ్యతను బేరీజు వేసే అవకాశం లేకపోవడంతో చాలామంది ఈ మోసానికి బలవుతున్నారు. కొనుగోలుదారుడికి ఇచ్చే రసీదులలో గ్రానైట్ పేర్లు రాయకుండానే కోడు భాష వినియోగిస్తూ బిల్లులు ఇస్తుండడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గ్రానైట్ నిర్వహణలో పేరుమోసిన కంపెనీల మాదిరిగానే ఉండే బండలను తీసుకువచ్చి అసలైన వాటిగా చూపిస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా దుకాణ నిర్వహణను కొనసాగిస్తున్నాడు. మార్కెట్ ధర కంటే తక్కువకే ఈ నాణ్యతలేని గ్రానైట్ ను ఇవ్వడంతో ఎక్కువ మంది కొనుగోలుదారులు ఈ వ్యాపారి పనిన ఉచ్చులో చిక్కుకుంటున్నారు. ఈ వ్యవహారంపై స్థానిక ప్రజలు మండిపడి, ఇలాంటి దుకాణాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అందుకు తన వర్గానికి చెందిన మరో ఇద్దరు దుకాణదారులు, నిత్యం పర్యవేక్షించాల్సిన స్థానిక సేల్ టాక్స్ అధికారుల పూర్తి అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.

## మినీ లైబ్రరీ పనులకు శంకస్థాపన చేసిన ఎమ్ పి మల్లు రవి



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ నియోజకవర్గం తెల్కపల్లి మండల పరిధిలోని పెద్దపల్లి,రాంరెడ్డిపల్లె గ్రామాలలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ప్రత్యేక చొరువతో సంస్థ ద్వారా 2 లక్షల నిధులతో మంజూరు అయిన మినీ లైబ్రరీలను నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డిలు శంఖుస్థాపన చేశారు.కార్యక్రమం లో డీసీసీబీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ రాజేందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు లు పాల్గొన్నారు.

# మద్దూరు సీహెచ్ సీలో ప్రత్యేక వైద్య సేవలు అందించాలి

:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి సెప్టెంబర్25:** నారాయణపేట జిల్లా మద్దూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ వైద్య సేవలతో పాటు ఆర్థోపెడిక్, ఈఎన్ టీ,ఆప్తమాలాజీ లాంటి ప్రత్యేక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గైనిక్, పీడియాట్రిక్,ల్యాబ్, మేల్ వార్డ్, ఫార్మాసిస్ట్, ఆపరేషన్ థియేటర్, ఇంజెక్షన్ గది, జనరల్ వార్డు, డ్రగ్ స్టోర్ గదులను పరిశీలించారు. చిన్న పిల్లల వార్డులో చికిత్స పొందుతున్న పలువురు చిన్నారులు తల్లులతో కలెక్టర్ మాట్లాడి ఆ చిన్నారుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల వైద్య సేవల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి ఆమె సూచించారు. మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ఒక మోడల్ కేంద్రంగా ఉండాలని ఆస్పత్రిలో వారానికి రెండు రోజులు ఆర్థోపెడిక్, ఈఎన్ గురువారం ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న అర్థో వైద్య నిపుణునితో మాట్లాడి అర్థో కు సంబంధించిన రుగ్మతలతో ఎంత మంది రోగులు వస్తున్నారని వాకబు చేశారు. వచ్చే నెల నుంచి ఆర్థోపెడిక్, ఈ ఎన్ టీ సేవలతో పాటు ఆప్తమాలాజీ వైద్య సేవలు అందుబాటులో ఉండేటట్లు చూడాలని సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్ కు



కలెక్టర్ సూచించారు.అలాగే ఆస్పత్రికి మంజూరైన ఎక్స్ రే యూనిట్ ను తొందరగా ప్రారంభించాలని ఆదేశించారు.ఆస్పత్రి రెండో అంతస్తులో వినియోగంలో లేని రెండు విశాలమైన వార్డులలో ఫ్లోరింగ్ పనులను కాడా నిధుల నుంచి పూర్తి చేయించేందుకు ప్రతిపాదించాలని కలెక్టర్ చెప్పారు. అలాగే ఆస్పత్రి లోని వార్డుల్లో నేమ్ బోర్డులను మార్చి, ఏ వార్డులో ఏ విభాగం వైద్యులు ఉంటారని తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేయించాలని, ఆస్పత్రి లో లోఓల్టేజి సమస్య ను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో పావని, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూ భారతి, రెవెన్యూ సదస్సు పెండింగ్ దరఖాస్తులను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** భూ భారతి, రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన పెండింగ్ దరఖాస్తులను పరిష్కారించెందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తహశీల్దార్ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు, భూభారతిలో వచ్చిన అప్లికేషన్లను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, రిజెక్ట్ అయిన అప్లికేషన్లు, పరిష్కరించిన అప్లికేషన్లు, పెండింగ్లో ఉన్న అప్లికేషన్ల వివరాలను మండలాల వారీగా జిల్లా కలెక్టర్ సంబంధిత మండల తహశీల్దార్ లను అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క అప్లికేషన్ ను పెండింగ్ లో పెట్టకుండా వెంటనే పూర్తి చేయాలని తహశీల్దార్ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,




ఆర్.డి.ఓ. నవీన్, సర్వే అండ్ ల్యాండ్ సహాయ సంచాలకులు కిషన్ రావు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జిల్లా కలెక్టరేట్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ బతుకమ్మ ఆడుతూ

పండుగ సంబరాలకు వెలుగుజ్యోతి నింపారు



బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను, మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.గురువారం ఐ.డి.ఓ.సి ఆవరణలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌరీమాత పూజ నిర్వహించి,బతుకమ్మ వేడుకలను అధికారులతో కలిసి ప్రారంభించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,వివిధ శాఖలు రంగు రంగుల బతుకమ్మలతో ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు తెలియజేస్తూ బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రజల బ్రతుకులు బాగుండాలని గౌరమ్మ తల్లిని వేడుకుందామన్నారు.మన పండుగ, మన సంస్కృతి ఆదపడుచుల ఔన్నత్యానికి సూచిక ఈ బతుకమ్మ అని పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ అని తెలిపారు.బతుకమ్మ పండుగ మన వారసత్వాన్ని కాపాడే గొప్ప పండుగ అని అన్నారు.బతుకమ్మ పండుగ ఉత్సవాల అనంతరం, జిల్లా కలెక్టరేట్కు చెందిన మహిళా అధికారులు సంతోషంగా బతుకమ్మలను చేతబెట్టుకుని కలెక్టరేట్ కార్యాలయం నుండి తేరుమైదాన్కు వెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగరావు, ఆర్.డి.ఓ అలివేలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## షిర్డీసాయి ఆలయంలో చీరాల కుటుంబీకులు అన్నదానం



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని షిర్డీసాయి ఆలయంలో స్థానికులు కిరణ్ దయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు చీరాల క్రిష్ణమూర్తి, మాధవి దంపతులు అన్నదానం కార్యక్రమాని నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి కష్టపడేది కడుపు నింపుకు నేందుకే ఆకలితో ఉన్నవారికి పట్టెడు అన్నం పెట్టడం మానవత దృక్పథమని దీని ప్రతి ఒక్కరూ ఆచరిస్తే ఆకలి బాధలు తో ఉండేవారికి కొంత స్వస్థత చేకూరుతుందని కిరణ్ దయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు చీరాల క్రిష్ణమూర్తి అన్నారు.అనంతరం దాదాపు 300 మంది వరకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సాయి కిరణ్, డాక్టర్ సాయి కీర్తి, సాయి వర్ధన్, సుజాత టీచర్, ఆశన్న, మామిళ్ల పృథ్వీ రాజ్, విద్యా సాగర్, ఆలయ కమిటీ సభ్యులు రాము, తదితరులు పాల్గొన్నారు.

## దీన్ దయాల్ అడుగు జాడలు అనుసరణీయం

భాజపా మండల అధ్యక్షుడు : నరసింహ



**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** మహమ్మదాబాద్ మండల కేంద్రంలో గురువారం దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదిన వేడుకలు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా భాజపా మండల అధ్యక్షుడు మూస నరసింహ మాట్లాడుతూ దేశ ప్రజలందరూ దీన్ దయాల్ ఉపాధ్యాయ అడుగుజాడల్లో నడుచుకోవాలని దీన్ దయాల్ చూపిన మార్గాలైనా జాతీయవాదం, ఏకాత్మత భావాన్ని బలపరిచి దేశం విచ్ఛిన్నం కాకూడదు అనే ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలని అన్నారు. భారతీయులందరూ దేశ అభివృద్ధికి సహాయపడాలి అని దేశ విచ్ఛిన్నకారుల ఆలోచనను పసిగట్టి అలాంటి వారిని తరిమి కొట్టాలని అని అన్నారు. అనంతరం భాజపా జిల్లా కౌన్సిల్ మెంబర్ కురువ కృష్ణ మాట్లాడుతూ దేశం మీద ప్రేమ లేని దేశ హితానికి సహాయపడని వ్యక్తులే దేశాన్ని నాశనం చేయాలని చూస్తారని దీన్ దయాల్ ఉపాధ్యాయ లాంటి దేశం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుడు దీన్ దయాల్ జీవిత చరిత్ర అందరికి ఆదర్శప్రాయమని తెలిపారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కిసాన్ మోర్చా నాయకులు పోతుల బసప్ప, నారాయణరెడ్డి, ప్రశాంత్ కుమార్, చందు, పాల్గొన్నారు

# బ్రిడ్జి నిర్మాణం కిలోమీటర్

**తగ్గనున్న 60 కిలోమీటర్ల దూరం**

**సోమశిల వంతెన నిర్మాణానికి అనుమతులు మంజూరు.**

**కొల్లాపూర్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి.** తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 167 వ జాతీయ రహదారి నిర్మాణం పనులలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని సోమశిల కృష్ణానది వంతెనపై తీగల బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. ఇప్పటికే దాదాపు 1600 కోట్ల రూపాయలతో కొల్లాపూర్ నుంచి వయా నాగర్ కర్నూల్ కల్వకుర్తి మీదుగా హైదరాబాద్ కు రాకపోకలు కొనసాగించేందుకు జాతీయ రహదారి నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేశారు. కొన్నిచోట్ల భూసేకరణ పనులు మేలు పోవడంతో అట్టి పనులను కూడా జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ఇటీవల జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి భూ సేకరణ పనులు వేగవంతం చేపట్టాలని అసంపూర్తిగా ఉన్న జాతీయ రహదారి రోడ్డు నిర్మాణం పనులు వేగవంతంగా చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. జాతీయ రహదారి నిర్మాణం పనులు దాదాపు 80% పూర్తయిన నేపథ్యంలో కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని సోమశిల కృష్ణానది వంతెన పై తీగల బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన నిధులను జారీ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పరిపాలన అనుమతులు జారీ చేసింది. కేవలం కిలోమీటర్ బ్రిడ్జి నిర్మాణంతో దాదాపు 60 కిలోమీటర్ల దూరం ప్రయాణం తగ్గనుంది. ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి అయిన వెంటనే తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కలుపుతూ రాకపోకలు కొనసాగే అవకాశాలు ఉన్నాయని అధికారులకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి హైదరాబాద్ వెళ్లడానికి ఈ మార్గం చాలా సులువుగా 60 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని భావించిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛను తీరుస్తూ బ్రిడ్జి నిర్మాణంతోపాటు జాతీయ రహదారి నిర్మాణం పనులను వేగవంతం చేసింది. బ్రిడ్జి నిర్మాణం





పనులు సాధ్యమైనంత త్వరగా వచ్చే వేసవికాలంలో పనులు ప్రారంభిస్తూ మరో సంవత్సర కాలంలో పూర్తిస్థాయిలో రాకపోకలు కల్పిస్తామని రోడ్లు భవనాల శాఖ అధికారులు తెలిపారు. మొత్తం మీద ఈ ప్రాంతంలో 167 వ జాతీయ రహదారి నిర్మాణం పనులు త్వరితగతిన వేగంగా కొనసాగుతున్నాయి మిగిలిపోయిన బ్రిడ్జి నిర్మాణం పనులకు కూడా ప్రభుత్వం గురువారం పరిపాలన అనుమతులను జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పుణ్యక్షేత్రమైన తిరుపతికి దాదాపు 60 కిలోమీటర్ల దూరం తగ్గుతున్నట్లు వాహనదారులు ఈ రాకపోకలను ఉపయోగించుకుంటూ హైదరాబాద్ నుంచి తిరుపతి వరకు ఈ రాకపోకలు కొనసాగుతాయని అధికారులు అంటున్నారు. గతంలో తిరుపతి వెళ్లడానికి రాయలసీమ చుట్టూ తిరిగి వెళ్ళవలసిన పరిస్థితి ఉన్నదని ఇప్పుడు ఆ సమస్య పరిష్కారం కావడం పట్ల తిరుపతి భక్తులు కూడా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు డబల్ బెడ్ రూమ్ కాలనీ ప్రజలు పాలభిషేకం



**పెబ్బేరు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీలోని డబల్ బెడ్ రూమ్ కాలనీకి సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి ప్రభుత్వం రూ.2కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేసినందుకుగాను పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ కాలనీ ఆవరణలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చిత్రపటాలకు డబల్ బెడ్ రూమ్ కాలనీ ప్రజలు, పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలభిషేకం చేశారు. అనంతరం కాలనీ ప్రజలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలనీ అభివృద్ధి కృషి చేసినందుకు కాలనీ ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు...



**మాగనూర్, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి)** జనసంగ్ వ్యవస్థాపకులు దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఉమ్మడి మాగనూర్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాగనూర్ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దీన్ దయాల్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. బిజెపి నారాయణపేట జిల్లా కార్యదర్శి గా ఎన్నికైన కనకరాజును నాయకులు శాలువాతో సన్మానించారు.. కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల్ అధ్యక్షులు జయనంద్ రెడ్డి, తిమప్ప, ప్రతాప్ రెడ్డి, దండు భీంరాజ్,మలేష్, అంజప్ప గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

## రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించినందుకు అధికారులను ప్రశంసించిన ప్రధాన న్యాయమూర్తి శ్రీ. బోయ శ్రీనివాసులు.

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 25** నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కోఆర్డినేషన్ మీటింగ్లో జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ. బోయ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ..రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. న్యాయమూర్తి మాట్లాడుతూ డిసెంబర్13న జరిగే లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. లోక్ అదాలకు కక్షిదారులు ఉపయోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇదివరకు జరిగిన సెప్టెంబర్ 13వ తేదీన జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించి మొత్తం 5581కేసులు డిస్పోసల్ చేసి నారాయణపేట డిస్టిక్ 12వ ర్యాంకు స్థానంలో ఉన్నాము అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పోలీస్ అధికారులకు అభినందించారు. ఈ ర్యాంకు రావడానికి కృషిచేసిన పోలీసులు అధికారులు మరియు కోర్ట్ కానిస్టేబుల్ లను అభినందించారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు యధావిధిగా కొనసాగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏజెండా లోని అంశాలను క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, కేసులను, ఆక్ట్ పెండింగ్ లో ఉన్నాయా చర్చించారు పెండింగ్లో ఉన్న ప్రతి ఒక్క కేసు ఈ లోక్ ఆదాలత్లో డిస్పోసల్ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ముందుగా




గౌరవనీయులైన హై కోర్ట్ జడ్జ్ ఆదేశానుసారం ముందుగా జైలు లో ఉన్న ఖైదీల కేసులను డిస్పోసల్ చెయ్యాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. జిల్లా లింగయ్య గారు మాట్లాడుతూ సెప్టెంబర్ 13న జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో పోలీసులందరూ ఏ విధంగా సహకరించి కేసులను పరిష్కరించారో అదేవిధంగా డిసెంబర్ 13న జరగబోయే జాతీయ ఉపయోగించుకొని రాజి మార్గం ద్వారా కేసులని తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి ఆదేశించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు శ్రీ బోయ శ్రీనివాసులు, సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ శ్రీమతి వింధ్య నాయక్, శ్రీ బి మనోజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు లింగయ్య, ఆర్డీవో రామచందర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వెన్నెల కల్చర్ అకాడమీ వారు



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్లాలో 11 మండలాలలో ఈ కళా జాతర బృందము హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన కల్పించడానికి హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన కల్పించడానికి ఈరోజు జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే. జయచంద్ర మోహన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెన్నెల కల్చరల్ అకాడమీ మహబూబ్నగర్ వారు రవిశంకర్, నరసింహులు, చెన్నయ్య, వెంకటేష్, ఝాన్సీ పాల్గొని ఆట పాటలతో హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన పైన నృత్య ప్రదర్శన చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గారితో పాటు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శైలజ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బాలాజీ పీఓ ఎన్సిడి, డాక్టర్ సదేష్నా పీఓ ఎన్ హెచ్ ఎన్ మరియు విజయ్ కుమార్ ఎం సి డి కోఆర్డినేటర్ బిక్షపతి డిపిఓ, శ్రీధర్ టీబి కోఆర్డినేటర్, ఆఫీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# చిన్నారులకు తల్లి లాంటి ప్రేమను అందించాలి

- శిశు గృహ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** శిశుగృహ పిల్లలకు తల్లిలా ప్రేమను పంచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. కలెక్టర్ విజయేందిర బోయి గురువారం శిశుగృహాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి పరిసరాలను పరిశీలించారు. పిల్లల హెల్త్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఒక్కొక్కరికి చిన్నారి హెల్త్ ప్రొఫైల్ పరిశీలించారు. వయస్సు వారిగా పిల్లలని వేరు చేసి వారి గ్రోత్ పై మానిటరింగ్ చేయాలని సూచించారు. బరువు తక్కువ ఉన్న చిన్నారులకు స్పెషల్ డైట్ ఇవ్వాలన్నారు. పిల్లల బట్టల విషయంలో మరింత శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఇంటి వాతావరణంలో పిల్లలను పెంచాలని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కులో పిల్లలను ఆడించాలని చెప్పారు. శిశుగృహ చిన్నారులకు అవసరమైన సౌకర్యాల కోసం నిధులు సమకూరుస్తానని చెప్పారు. అనంతరం స్టేట్ హోం ప్రాంగణంలో నిర్మిస్తున్న చిల్డ్రన్ హోమ్



భవన నిర్మాణ పనులను, మరమ్మత్తులు చేసిన మీటింగ్ హాల్ పనులను పరిశీలించారు. ప్రాంగణంలో పాతబడిపోయిన అర్బన్, రూరల్ సిడిపిఓ ఆఫీసుల గురించి ఆరా తీశారు. కలెక్టర్ వెంట డిడబ్ల్యుఓ జరీనా బేగం, సీడీపీఓ శైల శ్రీ, డిసిపిఓ నర్మద, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాములు, శిశుగృహ సిబ్బంది ఉన్నారు.

# భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర్ పట్టణంలోని సూరవరం వెంకటరామిరెడ్డి భవనం లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు ఎన్ఎఫ్ఐ డబ్ల్యు, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆటపాటలతో మార్మోగించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. బాలకిషన్ మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక, బతుకమ్మ ఉట్టిపడేలా బతుకమ్మ సంబరాలు జరుగుతున్నాయని ఇవాళ దేశవ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా దసరా బతుకమ్మ సంబరాలు జరుగుతున్నాయి అని అన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కె. పద్మావతి మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతికి ప్రతికాగా బతుకమ్మ నిలిచిందని స్త్రీల ఐక్యతను, సామాజిక కలయికను ఈ పండగ ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా




అధ్యక్షురాలు భార్గవి, ఇందిరా, కృష్ణవేణి, సింధుజ, మాధవి, ఈ.పద్మ, స్ఫూర్తి, లయ, వీణ, అంజమ్మ, సుభద్ర, చిన్నమ్మ, ప్రియాంక, భావన, అరుణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సంతోష్, శ్రీను, ఏఐవైఎఫ్ కో- కన్వీనర్ మెట్టు మహేష్, గూడు, బాషా, నవదీప్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి యోగ నరసింహా అవతారంలో భక్తులకు దర్శనం

-సింహవాహనంపై ఆలయం చుట్టూ ఊరేగిన శ్రీనివాసుడు

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 60వ సంవత్సరపు వార్షిక బ్రహ్మోత్సవాలలో మూడవరోజు స్వామివారు యోగ నరసింహ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడలో కొలువుతీరిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 60వ సంవత్సరపు వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు వంశీ జోషి, కౌశిక్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి తెల్లవారుజామున పంచామృతాభిషేకం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రులను పురస్కరించుకొని భక్తులు తెల్లవారుజాము నుండి ఆలయానికి విచ్చేసి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకున్నారు.





సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సింహ వాహనంపై ఆలయం చుట్టూ గోవింద నామాలు స్మరిస్తూ మేళతాళాల మధ్య ఊరేగించారు. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక మహా మంగళహారతి ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు, బ్రాహ్మణులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేటు ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ రాములు ను సన్మానించిన రాష్ట్ర ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ..



**దేవరకద్ర సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ పద్మశ్రీ అవార్డు గ్రహీత వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ గురువారము తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు దేవరకద్ర మాజీ ఎంపీటీసీ వెంకటరాములును శాలువాతో ఘనంగా సన్మానించారు. వెంకటరమణ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

## లాటరీ పద్ధతిలో మద్యం షాపులకు రిజర్వేషన్ ల కేటాయింపు



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** లాటరీ పద్ధతిలో మద్యం షాపులకు రిజర్వేషన్ ల కేటాయింపు ప్రక్రియ పూర్తి అయ్యింది అని జిల్లా కలెక్టర్ విజయే దిర బోయి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ విజయే దిర బోయి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్, నారాయణ పేట జిల్లాలకు సంబంధించిన 90 మద్యం షాపుల లో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఎస్సీ ఎస్టీ , గౌడ సామాజిక వర్గాలకు రిజర్వేషన్ కల్పిస్తూ లాటరీ పద్ధతిలో ఎస్ టి లకు 03, ఎస్సీ లకు 10, గౌడ లకు 14 మద్యం దుకాణాలు రిజర్వ్ చేయడం జరిగింది. ఇట్టి మద్యం దుకాణాల కాలపరిమితి 01.12.2025 నుంచి 30.11.2027 వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి ఎం.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

## ఇండోర్ స్టేడియంను పరిశీలించిన జిల్లా కలెక్టర్



మహబూబ్ నగర్ సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం ను గురువారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం, వాలీ బాల్ అకాడమీ, స్విమ్మింగ్ పూల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి స్టేడియం లో నిర్వహించే క్రీడంశాలను గురించి తెలుసు కొన్నారు. స్విమ్మింగ్ పూల్ చుట్టూ పరిశుభ్రం గా ఉంచాలని సిబ్బందికి సూచించారు. వాలీ బాల్ అకాడమీ విద్యార్థులతో మాట్లాడి భోజనం, వసతి సౌకర్యాలు గురించి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, సునీల్ తదితరులు ఉన్నారు.

## నేడు శ్రీమణికంఠ గ్యాస్ట్రో హాస్పిటల్ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం

-అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితం

-డాక్టర్ డి.జగదీష్ మణికంఠ

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం సంత బజార్ లో నేడు (శుక్రవారం) శ్రీ తుల్జా భవాని అమ్మవారి మండపం వద్ద శ్రీ మణికంఠ గ్యాస్ట్రో కాలేయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్. జగదీష్మణికంఠ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరంలో ఉ: 11:00 గంటల నుండి సా: 5:00 గంటల వరకు గ్యాస్ట్రిక్, బీపీ,షుగర్ ,థైరాయిడ్ ,లివర్, కిడ్నీ, బొక్కల సాంద్రత పరీక్షలు చేసి అవసరమైన మందులను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని పేద వారికి ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా




ఉంటాయని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగం చేసుకోవాలని డాక్టర్.జగదీశ్ మణికంత అన్నారు.

## కలెక్టరేట్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

-పల్లె సంస్కృతి,భక్తి ప్రతీకగా బతుకమ్మ వేడుకలు

-ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు,మహిళలతో కలిసి కలెక్టర్ బతుకమ్మ ఆడారు.పూలనే పూజించే పండుగగా బతుకమ్మ ప్రత్యేకతను తెలుపుతూగున్నె, తంగేడు, బంతి, గులాబీ, తులసి పూలతో లంకరణ చేసారు.బతుకమ్మ పండుగ సమైక్యత, స్నేహభావానికి ప్రతిబింబం అని కలెక్టర్ అన్నారు.సెప్టెంబర్ 30న, సద్దుల బతుకమ్మను ట్యాంక్ బండ్ వద్ద వైభవంగా నిర్వ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.సాంస్కృతిక శాఖ కళాకారుల ఆటపాటల మధ్య ,గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా ఆధ్వర్యంలో



జరిగింది. ఈ కార్యక్రమంలోఅడిషనల్ కలెక్టర్ పి.అమరేందర్, డీఆర్డీఏ పీడీ రాజేశ్వరి కలెక్టరేట్ సిబ్బంది హాజరయ్యారు.

## మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

-అధికారుల సమీక్షలో కలెక్టర్ బాధవత్ సంతోష్

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** ఈనెల 29న, జిల్లాలో పర్యటించే మంత్రుల పర్యటను రూ. 91.71 కోట్లతో గ్రామ అభివృద్ధి పనులు, మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. కొండారెడ్డిపల్లి గ్రామం అభివృద్ధిఅధికారుల సమీక్షలో కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఈ నెల 29న, జిల్లాలో రాష్ట్ర మంత్రుల పర్యటన విజయవంతం కావాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని వంగూర్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 91.71 కోట్లు (రూ. 9,171 లక్షలు) రూపాయల వ్యయంతో 18 రకాల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలను మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో నిర్వహించనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ,జూపల్లి కృష్ణారావు,వాకాటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి,ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, . నారాయణరెడ్డి, డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి కొండారెడ్డిపల్లి



గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలని, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి శాఖ కృషి చేయాలన్నారు.గత కొన్ని నెలలుగా కొన్ని శాఖలు చురుకుగా పనులు పూర్తి చేసినందుకు ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మంత్రుల పర్యటనలో ఎలాంటి ఇబ్బందులులేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రోటోకాల్ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకొని పనుల పురోగతి వివరాలతో అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా బ్యాంక్, పాల శీతలీకరణ కేంద్రం ప్రారంభోత్సవం, చిల్డ్రన్స్ పార్క్,వ్యాయామశాల, ఆర్.ఎం.పీ రోడ్డు వంటి పనుల ప్రారంభోత్సవాలు, అదనంగా చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు పక్కా ఏర్పాట్లు చేయాలన్నారు. పనుల నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని,ప్రజలకుఅందే సౌకర్యాలు అన్ని విధాల ఉపయోగకరంగా ఉండేలా అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమాల తో కొండారెడ్డిపల్లి గ్రామం సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## పేట టి ఎస్ ఆర్టీసీ లో రంగు రంగు పూలతో బతుకమ్మ సంబరాలు



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** ఈ రోజు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థనారాయణపేట డిపో ఆవరణలో బతుకమ్మ సంబరాలు నిర్వహించబడినది రంగు రంగు పూలతో బతుకమ్మను తయారుచేసి మహిళా ఉద్యోగులు ఆటపాటలతో బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీమతి లావణ్య మరియు ట్రాఫిక్ సూపర్వైజర్ శ్రీమతి శ్రీశైలమ మహిళా ఉద్యోగులు శ్రీలక్ష్మి భాగ్యమ్మ సుగుణమ్మ భీమమ్మ శ్వేత పుష్పలత సరోజ భార్గవి తదితరులు మహిళా ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేసినారు


## అంబేద్కర్ ఓవర్ సీస్ విద్యానిధి పథకం 2025-26

సంవత్సరానికి దరఖాస్తు చేసుకోవాలి

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎస్సీ విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్ సీస్ విద్యానిధి పథకం 2025-26 సంవత్సరానికి గాను దరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల తేది: 23.09.2025 నుండి తేది:19.11.2025 వరకు మరోసారి అవకాశం ఇస్తున్నట్లు మహబూబ్ నగర్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు డి.సునీత గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున మహబూబ్ నగర్ జిల్లాలో గల అర్హులైన ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ దరఖాస్తు వెబ్ సైటు నందు " నందు చేసుకోవలసిందిగా కోరడమైనది. ఇతర వివరాలకు 8121591954, 7730909838 నెంబర్ ను సంప్రదించగలరు.

## దేవరకద్ర లో మూడు షాపుల్లో చోరీ..

**దేవరకద్ర సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** మూడు కిరాణా షాపుల్లో చోరీ జరిగిన సంఘటన మండల కేంద్రంలో గురువారం తెల్లవారుజామున జరిగింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.గురకొండ గ్రామానికి చెందిన శ్రీనివాసులు, దేవరకద్రకు చెందిన మైలాపురం రమేష్, కొకుంట్ల నాగయ్య, ముగ్గురు వ్యక్తులకు సంబంధించి స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి షాపింగ్ కాంప్లెక్స్ లో గురువారం తెల్లవారుజామున



కొందరు గుర్తుతెలియని వ్యక్తులు మూడు కిరాణా షాపుల తాళాలు పగలగొట్టి అందులో ఉన్న 84 వేల విలువగల సిగరెట్స్ అలాగే కొంత నగదును దోచుకుని పోయినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై నాగన్న సంఘటనకు వెళ్లి పూర్తి వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇంక ముందు దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ముమ్మరంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

# జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు

- బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎం.పి.డి. కె.అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి
- ఎమ్మెల్యే సతీమణి యెన్నం ప్రసన్న లక్ష్మి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి
- ఉత్సాహంగా బతుకమ్మ ఆడి పాడిన మహిళలు, యువతులు
- తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి నృత్యాలు చేసిన మహిళలు



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని ఎం.పి.డి. కె అరుణ అన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అన్నారు. గురువారం నాల్గవ రోజు బతుకమ్మ సంబరాలు మహబూబ్ నగర్ నగరంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ప్రభుత్వ పరంగా అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె జిల్లా ప్రజలకు బతుకమ్మ, శరన్నవరాత్రి దసరా శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు పండుగ ఘనం గా జరుపుకోవాలని ఆమె అన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మీయత, ఆధ్యాత్మికత, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సాహంగా మహిళలు, యువతులు తీరొక్క పూలను పేర్చి బతుకమ్మ లను తయ్యారు చేసి ఈ వేదిక దగ్గకు తీసుకుని వచ్చి అందరూ కలిసి మెలిసి బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకోవడం సంతోషగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రభుత్వ పరంగా జిల్లాలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూలను, ప్రతిని పూజించే పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే మహిళల పండుగ అన్నారు. మహిళలు, యువతులతో కలిసి ఎంపి.డి. కె .అరుణ, ఎమ్మెల్యే సతీమణి యెన్నం ప్రసన్న లక్ష్మీ , జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డిలు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. విద్యుత్, ఇరిగేషన్, డి.ఆర్.డి.ఏ, వ్యవసాయ శాఖ తదితర శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు బతుకమ్మ లతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూరాల కాల్వపై అక్రమంగా నిర్మించిన రేకుల షెడ్లను కూల్చిన ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు

-అక్రమ షెడ్లను కూల్చివేస్తున్న అధికారులు.

- తహసిల్దార్ మరియు అధికారులు కూల్చివేతను పర్యవేక్షిస్తున్న దృశ్యం



**చిన్నంబావి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** చిన్నంబావి మండల కేంద్రంలోని జూరాల ఎడమ కాలువ -36 మైనర్ 6 కాల్వపై అక్రమంగా నిర్మించిన షాపులను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు గురువారం జెసిబి సహాయంతో కూల్చివేశారు.వనపర్తి పట్టణానికి చెందిన మారం సతీష్ కాల్వపై 11 రేకుల షెడ్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తించారు. జూరాల అధికారులు ఈ అక్రమ నిర్మాణంపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన తర్వాత, భూ ఆక్రమణ చట్టం 1905 సెక్షన్ 7 ప్రకారం నోటీసులు జారీ చేశారు. నోటీసులు ఇచ్చిన ఏడు రోజులలో ఎలాంటి స్పందన రాకపోవడంతో సెక్షన్ 6 ప్రకారం ఎవిక్షన్ నోటీసులు ఇవ్వడం జరిగింది.అయినా ప్రతిక్రియ రాకపోవడంతో, ఇరిగేషన్ రెవెన్యూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తాసిల్దార్ శ్రీనివాసులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాములు, సర్వేర్ స్వాతి, జూరాల మరియు పోలీస్ అధికారులు సమక్షంలో ఉదయం నుంచే జేసీబీ సహాయంతో అక్రమ కట్టడాలను కూల్చివేత చర్యలు ప్రారంభించారు. ఒక్కొక్కటిగా రేకుల షెడ్లు కూలిపోతుండగా, పరిసర ప్రాంతంలో జనసందోహం ఏర్పడింది.తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "తెలంగాణ భూ ఆక్రమణ చట్టం 1905 ప్రకారం, అలాగే ఇరిగేషన్ శాఖ భూసేకరణతో నిర్మించిన కాలువను కబ్జా చేయడం చట్ట విరుద్ధం. ఆగస్టు 11న నోటీసులు జారీ చేసి, 30 రోజులు వేచి చూశాం. సెప్టెంబర్ 17న మరోసారి నోటీసు ఇచ్చినా స్పందించలేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం కూల్చివేత చేపట్టడం



జరిగింది అన్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం పంచాయతీ అనుమతి లేకుండా నిర్మించిన 11 షాపులను కూల్చివేయడం జరిగినట్లు ఆయన వివరించారు.ప్రజలు అక్రమ నిర్మాణాలపై అధికారుల కఠిన చర్యలను ప్రాశంసిస్తూ, "కాల్వపై ఇంత పెద్ద ఎత్తున షెడ్లు ఎలా కట్టారో ఆశ్చర్యంగా ఉంది. అధికారులు సరైన విధంగా చర్యలు తీసుకోవడం మంచిదే" అని అభిప్రాయం వ్యక్తం చేశారు.రెవెన్యూ అధికారులు హెచ్చరించారు, "ప్రజా వనరులపై ఎవరూ అక్రమ నిర్మాణాలు చేయరాదు. కాల్వలు ప్రజలందరికీ చెందినవే. ఎవరైనా వాటిని స్వప్రయోజనాల కోసం ఆక్రమిస్తే ఎవరైనా ఇలాంటి అక్రమ నిర్మాణాలు చేపడితే భవిష్యత్‌లో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీసు బలగాలతో ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు అధికారులు ప్రకటనలో తెలిపారు.

## పవర్ గ్రేడు టవర్ లైన్ గుంజుటట్టు విద్యుత్ సరఫరా నిలిపివేయడం.

**కొల్లాపూర్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ మండలం మరియు పెద్దకొత్తపల్లి మండలం ప్రజలకు విద్యుత్. వినియోదారులకుతెలియజేయడమేమనగా.తేదీ 26-09-2025 33 కొల్లాపూర్ లో ఉన్న లైన్ను ఉదయం 8:30 గంటల నుండి 10 :30 గంటల వరకు,అదేవిధంగా 33 కుడికిల్ల లైను, ఉదయం 10:30 నుండి12:30 గంటల వరకునిలిపివేయబడును. పవర్ గ్రిడ్, ( టవర్) లైన్ గుంజుటకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది, కావున, 33 కొల్లాపూర్ లైన్ పరిధిలోని,కొల్లాపూర్,కొల్లాపూర్, ఎల్లూరు, సబ్ స్టేషన్ లు, మరియు 33 కుడికిల్ల లైన్ పరిధిలోని, కుడికిల్ల, కల్వకోలు చెన్నపురావు పల్లి సబ్టేషన్ల పరిధిలోకి వచ్చే గ్రామాలకు, విద్యుత్ సరఫరా, నిలిపివేయబడుతుంది, కావున ప్రజలు వినియోగదారులు సహకరించగలరని తెలియపరుచుకుంటున్న. ఓమేష్ గౌడ్. ఏఈ.ఓపీ. కొల్లాపూర్.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో బతుకమ్మ సంబరాలు..



**దేవరకద్ర ,సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గురువారం రాత్రి దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆర్య సంఘం మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను తయారు చేశారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో బతుకమ్మ పాటలతో ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన కల్గి ఉండాలి

-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నాగర్ కర్నూల్ నాగర్ పట్టణం తో పాటు తాడూర్, బిజినపల్లి మండలాలకు సమందించిన 81 కుటుంబాలకు చెక్కులను ఎమ్మెల్యే డా.కూచుకుల్ల రాజేష్ రెడ్డి పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, ఆర్థికంగావెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన ఉండాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మాజీ కౌన్సిల ర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.